# న్యాయ పూర్తి వివరణ

న్యాయ పరిధి : కార్మిక చట్టాలు
సెక్షన్ పరిధి : కార్మికుల పై అత్యాచారాలు
ఉప సెక్షన్ పరిధి : వెట్టిచాకిరీ విధానం (నిర్మూలన) చట్టం

## సంక్షిప్తంగా న్యాయ సమాచారం

వ్యవసాయ కార్మికులు తవ పేదరికంవల్లా, అజ్ఞానంవల్లా, తాము చేసిన అప్పుకు ప్రతిఫలంగా తవ శ్రమను స్వల్ప్పమైన మొత్తానికి అమ్ముకోవడమో, తాకట్టు పెట్టుకోవడమో చేస్తారు. ఈ రకమైన ఆర్థిక శారీరక దోపిడీని నిరోధించడానికి ఈ చట్టం రూపొందించబడింది. వెట్టిచాకిరీని రద్దుచేయడం ఈ చట్టం లక్ష్యం. భారత రాజ్యాంగపు 23 వ ఆర్టికల్ క్రింద కూడా వెట్టిచాకిరీ నిషేధించబడింది.

## విపులంగా న్యాయ వివరాలు

అప్పు తీసుకొనిగానీ, అప్పు తీసుకోవడానికిగానీ-రుణ గ్రహీత, రుణదాతతో ఈ క్రింది సందర్భాలలో చేసుకొన్న ఒప్పందం ప్రకారం పూర్తి నిర్బంధంతోగానీ, పాక్షిక నిర్బంధంతోగానీ చేసే శ్రమ వెట్టిచాకిరీ ఆవుతుంది.

1. ఆ వ్య క్తిగానీ, లేక అతని సంబంధీకులుగానీ తీసుకొన్న అప్పు లేక దాని వడ్డీకి ప్రతిఫలంగా కాని
2. ఆచారం: లేక ఏదైనా సామాజిక కట్టుబాటు వలన గానీ
3. వారసత్వ రీత్యా సంక్రమించిన బాధ్యతవల్ల గానీ
4. ఆ వ్య క్తి గానీ లేక అతని సంబంధీకులు గానీ పొందిన ఆర్థిక సహాయం వలన గానీ
5. ఒకానొక తెగ లేదా కులంలో అతడు జన్మించినందువల్ల గానీ

## పరిష్కార పద్ధతి

## సెక్షన్ పేరు

సెక్షన్ 4

## ఫిర్యాదు ఎవరికి ఇవ్వాలి / ఎక్కడ ఇవ్వాలి ?

వెట్టికార్మికులు ఎవరైనాసరే తనను వెట్టినించి విముక్తిచేసి, పునరావాసం కల్పించాలని కోరుతూ మండల రెవెన్యూ అధికారికి అర్జీ పెట్టుకోవచ్చు. స్థానిక అధికారులపై తగినంత ఒత్తిడి తేవడానికి దరఖాస్తు ప్రతులను సాధ్యమైనంతవరకు రెవెన్యూ డివిజనల్ అధికారికి, కలెక్టరుకు, సాంఘిక సంక్షేమ కార్యదర్శికి కూడా పంపించాలి.

## కేసు ఫైల్ చేయడం ఎలా ?

ఆ దరఖాస్తులో ఈ క్రింది అంశాలు తప్పనిసరిగా పేర్కొనాలి.
వెట్టికార్మికుని పేరు, వయస్సు, గ్రామం; యజమాని పేరు, అతని తండ్రిపేరు, వయస్సు, గ్రామం, తీసుకొన్న అప్పు, ఎన్ని సంవత్సరాలుగా వెట్టి శ్రమ చేస్తున్నారు, నెల లేక సంవత్సర వేతనం మొదలైనవి.

## తరువాత

ఈ చట్టం అమల్లోకి వచ్చిన క్షణం నుంచి వెట్టి లేక (నిర్భంద శ్రమ) చేస్తున్న కార్మికుడు నిర్భంద శ్రమనుండి విముక్తి అవుతాడు. బాకీకూడా రద్దవుతుంది. ఈ బాకీ క్రింద తనఖా పడి ఉన్న కార్మికుడి ఆస్థి తిరిగి అతని స్వాధీనంలోనికి వస్తుంది. ఈ చట్టం అమల్లోకి రాక పూర్వం ఆ కార్మికుడు నివాసమున్న ఇల్లు లేక నివాస స్థలం నుంచి అతన్ని ఖాళీ చేయించడానికి వీలులేదు.
ఈ చట్టం అమల్లోకి వచ్చిన తరువాత వెట్టి లేక నిర్భంద శ్రమ చేయించుకొనే నిమిత్తం బయానా కాని, అప్పు కాని ఇవ్వడాన్ని ఈ చట్టం నిషేధిస్తుంది. చట్టం అమల్లోకి వచ్చిన తరువాత నిర్భంద శ్రామికులయిన వారికి కూడా చట్టంలో పేర్కొన్న అన్ని హక్కులు వర్తిస్తాయి. వెట్టి లేక నిర్భంద చాకిరీ చేయడానికి ఏ శ్రామికుడినైనా బలవంతం చేసిన వ్యక్తికి మూడు సంవత్సరాల జైలుశిక్షతోపాటు వేయిరూపాయల వరకు జరిమానా వేయవచ్చు.
విముక్తి చెందిన వెట్టి, నిర్భంద శ్రామికుల సంక్షేమం, పునరావాసానికి సంబంధించి విస్తృత పునరావాస పథకం ప్రకారం ప్రభుత్వం కల్పించిన సహాయానికి అర్హులు. విముక్తి చెందిన కార్మికుని తక్షణ ఖర్చులు, అవసరాల నిమిత్తం, విముక్తి చేస్తూ ఇచ్చిన ఆదేశ పత్రంతోపాటు 1000 రూపాయలు ఇస్తారు. ఆ తరువాత 9000 రూపాయలు పునరావాస సహాయనిధి క్రింద విముక్తి చెందిన కార్మికునికి ఇస్తారు. ఈ మొత్తం కనీసం అతను పాక్షికంగానైనా తన కాళ్ళపై తాను నిలవడానికి ఉపయోగ పడుతుంది. గ్రామీణ గృహ వసతి పథకం క్రింద ఇళ్ళ కేటాయింపులోను, ప్రభుత్వ ఉద్యోగాలలోను విముక్తి చెందిన కార్మికులకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తారు విముక్తి చెందిన కార్మికుల పిల్లలకు పాఠశాలల్లో, సాంఘిక సంక్షేమ హాస్టల్లలో వెంటనే చేర్చుకొంటారు.

## ప్రత్యామ్నాయ పరిష్కారం

ప్రత్యమ్నాపరిష్కారాలు లేవు